Sub: నీ జీవితం ఇంతకు ముందులాగా ఉండదు

ఇవాంజిలిస్ట్ : సి.బిడెన్ ఊర్టివింద్

ప్రియమైన స్నేహితుడా!

నీ అవసరత ఏమిటి?

వత్తిడిలో ఉన్నావా? భయమా!

బాధా, విచారమా, ఇబ్బందులా, అప్పుల బాధ, నిరుత్సాహమా? జీవితంలో అన్నీ కోల్పోయి ఏమిలేని వానిగా ఉన్నావా? విశ్రాంతి లేనివానిగా ఉన్నావా? జబ్బుతో అస్వస్థతతో బాధపడుచున్నావా? ఓ సహోదరుడా, నీకు ఒక మంచి శుభవార్త ఉన్నది. నా చేతిలో పరిశుద్ధ గ్రంథము ఉన్నది (బైబిలు).

ప్రపంచములో ఉన్న శక్తులనిటికంటే ఈ బైబిలు గ్రంథములో ఎంతో శక్తి ఉన్నది. ఇది ఎంతో శక్తివంతమయినది. ఈ పరిశుద్ధగ్రంథము దేవుని యొద్ద నుండి వచ్చిన మంచిమాట (ఉత్తరము) బైబిలు పరిశుద్ధ గ్రంథములో దేవుని వాక్యము ఈలాగు చెప్పుచున్నది. " ఆపత్కాలమున నన్ను గూర్చి మొఱ్ఱపెట్టుము నేను నిన్ను విడిపించెదను. నీవు నన్ను మహిమ పరచెదవు" కీర్తనలు. 50:15.

ఇది ఏదో బాప్తిస్టుకి సంబంధించిందికాదు. క్యాథలిక్ డాక్ట్రిన్‌కాదు, పెంతెకోస్తు డాక్ట్రిన్ కాదు. ఏ ఒక సంఘానికి చెందింది కాదు. జీవముగల దేవునికి నీకు మధ్య ఉన్న అద్భుతమయిన వాగ్ధానము. దేవుడు చెప్పినాడు "నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" (నిర్గమ. 15:26). దేవుని శక్తి నిన్ను స్వస్థపరచగలదు. దేవుడు నీకు సహాయం చేయగలడు. నిన్ను స్వస్థపరచగల యెహోవా (ఉన్నవాడు అనువాడు ఆయనే).

ఈరోజే అవును అని బైబిలు అయిన పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది. (యేసుప్రభువు) చెప్పుచున్నాడు. నేను నిజ దేవుని కుమారుడను బైబిలు చెప్పుచున్నది.

"దొంగ దొంగతనమును, హత్యను నాశనమును జరిగించుటకు వచ్చును. (యేసు) దేవుని కుమారుడైన నేను జీవముకలుగుటకు, అది సమృద్ధిగా నీకు కలుగుటకు వచ్చియున్నాను" (యోహాను. 10:10).

ఇది శుభవార్త : నేను నీ కొఱకు సువార్తమానము తెచ్చియున్నాను. స్నేహితుడా! పరిశుద్ధగ్రంథము చెప్పుచున్నది. "ప్రభువగు యెహోవా ఆత్మ నా మీద ఉన్నది. దీనులకు సువార్త మానము ప్రకటించుటకు యోహోవా నన్ను అభిషేకించెను.

నలిగిన హృదయము కలవారిని దృఢపరచుటకును. చెఱలోనున్న వారికి విడుదలను, బంధింపబడినవారికి విముక్తి ప్రకటించుటకును (యెషయా. 61:1).

నీకు మంచి శుభవర్తమానము: ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు. నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు (కీర్తనలు. 103:3).

**శుభవర్తమానమేమనగా :** యేసుప్రభువు నీకు సహాయము చేస్తారు. ఆయనే నీకు సహాయము చేస్తారు.

నీవు బైబిలు చదివి. బైబిలులో దేవుడు చెప్పిన వాక్యానుసారముగా విశ్వాసముంచి యేసుప్రభువుకు నమ్మకముగా జీవించినయెడల, ఆయనలో నడచినయెడల నీ అవసరతలు అన్ని ఆయన తీరుస్తారు. నీ జీవితము అంతకు ముందుగా ఉండక, మారి పోతుంది. ఆశీర్వదింపబడుతుంది.

యేసయ్యనామములో చెప్పుచున్నాను. యేసయ్య దగ్గరకురమ్ము నేను నీకు యేసయ్యను గురించి చెపుతాను.

యేసు, యేసు మరియు యేసు నీ జీవితంలో యేసు ప్రభువుతో కలిసి ప్రయాణము చెయ్యి. నీ అవసరతలు అన్ని ఆయనే తీరుస్తారు.

నీ బాధలు, శ్రమలు, కష్టాలు, నష్టాలు భారాలు అన్ని ఆయనకు చెప్పుకొమ్ము. అన్ని విషయములలో ఆయన నీకు సహాయము చేస్తారు. ఆయనకు అసాధ్యమైనది ఏదిలేదు. (యిర్మియా. 32:27, కీర్తనలు. 103:19). యేసుప్రభువు నీకు మార్గమును సత్యమును, జీవమునైయున్నాడు. అద్భుతములు మానవుల వలన జరుగవు. అద్భుతములు ఒక స్త్రీ ద్వారానో పురుషుని ద్వారా జరుగవు.

యేసయ్యను సంధించి అద్భుతములు పొందుకొనుటకు ఇదియే సమయము హల్లెలూయ. గొప్ప అద్భుతములు పొందుకొనుటకు నీవు సిద్ధముగా ఉన్నావా?

**స్నేహితుడా నాతో కలసి ప్రార్థన చెయ్యుము :**

నా ప్రియ యేసు, నన్ను దయతో క్షమించుము. నా పాపములు క్షమించుము. నాపాపముల నిమిత్తము నేను పశ్చాత్తాపపడుచున్నాను. నీ పరిశుద్ధ రక్తముతో నన్ను నాపాప జీవితమును కడుగుము. నా హృదయము నీ కొఱకు తెరచియున్నాను. నా హృదయములోనికిరా! ప్రభువా, యేసయ్య, నీ రక్తముచేత నా ప్రతిపాపమును కడిగి నన్ను నీ కుమారునిగా అంగీకరించుము. తండ్రీ! యేసయ్య నిన్ననా స్వంత రక్షకునిగా అంగీకరించుచున్నాను. తండ్రీ ప్రభువా, నా విమోచకుడా, నా ప్రభువా, నా దేవా, నా పాపముల నిమిత్తము నీవు 2000 సం॥ల క్రితము కలువరిగిరి కొండపై శిలువలో వ్రేలాడి, రక్తమునుకార్చి ప్రాణము పెట్టి మరణము పొంది, సమాధిచేయబడి మరల 3వ దినమున మరణమును జయించి లేచినందులకై వందనములు. నా ప్రార్థన ఆలకించి, నన్ను క్షమించి నన్ను నీ కుమారునిగా అంగీకరించినందులకై వందనములు. నా రక్షకుడును, ప్రాణప్రియుడు, నా విమోచకుడైన యేసయ్య నామములో స్తుతించి ప్రార్థించి వేడుకొనుచున్నాను తండ్రీ! ఆమెన్.

హల్లెలూయ

స్నేహితుడా! ఇప్పుడు నీ హృదయములో ఎంతో నెమ్మదిగా ఉన్నది. దేవునికి స్తోత్రము.
పరిశుద్ధగ్రంథమైన బైబిలు చెప్పుచున్నది. “ మనపాపములను అపరాధములను మనము ఒప్పుకొనినయెడల జీవముగల దేవుని కుమారుడైన యేసురక్తము మన ప్రతి పాపమును కడిగి పవిత్రులనుగా చేయును. (1యోహాను. 1:7).

దేవుని గ్రంథమయిన బైబిలు గ్రంథము చెప్పుచున్నది. ఇప్పుడు నీవు పరిశుద్ధడవై దేవుని స్తుతించు. నీ నడక, పడక, క్రియలు అన్ని చక్కచేసుకొమ్ము. ప్రతిరోజు లేవగానే, వేకువన ప్రార్థన చేయుట అలవరచుకొమ్ము. ప్రతిరోజు బైబిలు గ్రంథము చదువుట అలవాటుచేసుకొమ్ము. ప్రభువు సన్నిధిలో ఎక్కువగా ప్రార్థన చెయ్యి. బైబిలులో ఉన్న సత్యమును గ్రహించుము. ప్రభువు నిన్ను స్థిరపరచి నిత్యజీవాన్ని పరలోకరాజ్యాన్ని ప్రసాదిస్తారు.

ఇప్పుడు నీవు ఈ వర్తమానముపై ఒక చెయ్యిపెట్టి నాతో ప్రార్థనలో ఏకీభవించు – నేను నీ కొఱకు ప్రార్థన చేయ్యబోవుచున్నాను.

ఓ ప్రభువా! నా దేవా ప్రాణయుడు రక్షకుడైన యేసుక్రీస్తునామములో ఈ నా స్నేహితుని కొఱకు నీ పాద సన్నిధికి వచ్చియున్నాను తండ్రీ, ఈ బిడ్డపై నీ ఆత్మ వర్షమును కుమ్మరించుము. ఈ నా స్నేహితుని, నీ బిడ్డగా అంగీకరించినందులకై వందనములు. కాపాడండి దీవించండి. యేసుక్రీస్తువారి పరిశుద్ధనామములో అడుగుచున్నాను తండ్రీ. ఆమెన్. 100% స్వస్థత బిడ్డకు దయచేయండి. యేసు సర్వశక్తిగల నామములోఅడుగుచున్నాను తండ్రీ! ఆమెన్.

**స్నేహితుడా!**

నీ జీవితము ఇంతకు ముందులాగా ఉండదు. నీవు యేసుక్రీస్తు ప్రభువులో నడచినట్లయితే (1యోహాను. 1:5 మరియు అపో. 26:18, 1యోహాను. 2:14) ప్రకారము ఆయన నిన్ను దీవిస్తాడు.

ఇప్పుడు నీ కొఅకు ప్రత్యేక అభిషేక ప్రార్థన చేస్తాను. కండ్లు మూసుకొని, వీలైతే మోకరించుము. బలముగల దేవుని యొద్దనుండి గొప్ప అద్భుతము పొందుకొమ్ము. దేవునికి సమస్తము సాధ్యము నీ అవసరత అది ఏమైనప్పటికి (యిర్మియా. 32:27) ఆయన యందు విశ్వాసముంచి అడుగుము. తప్పక నీకు అనుగ్రహిస్తారు.

**ప్రార్థన :** ఓ ప్రభువా దేవా! జీవముగల దేవుని కుమారుడైన యేసుక్రీస్తు వారి నామములో ఈ బిడ్డను తల మొదలుకొని అరికాలు వరకు తాకి స్వస్థ పరచండి.

ఈ బిడ్డ యొక్క ప్రతి అవసరత, ప్రతి సమస్యను, ఆర్థిక పరిస్థితులను అప్పులు బాధలు తీర్చండి. అది ఏదైనప్పటికినీ ప్రియ కుమారుడైన యేసుక్రీస్తువారి నామములో గొప్ప అద్భుతములు చేయండి. నా ప్రియ యేసు నామములో ప్రార్థన చేయుచున్నాను. తండ్రీ, ఆమెన్.

ప్రియ దేవుని బిడ్డా! ఇప్పుడు యేసుక్రీస్తు వారి నామములో స్వస్థత, ప్రతి విషయములో, ప్రతి సమస్యలను విడుదల అంగీకరించుము. మరియు పరిశుద్ధాత్మశక్తిని పొందుము. మన ప్రభువును, రక్షకుడైన యేసుక్రీస్తువారి పరిశుద్ధమైన నామములో పరిశుద్ధాత్మ అభిషేకమును అంగీకరించుము, అన్ని విషయములలో విడుదల అంగీకరించుము, అవునుగాక, ఆమెన్.

మన అతిక్రమమును బట్టి ఆయన గాయపరచబడెను, మన దోషములను బట్టి ఆయన నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష ఆయన మీద పడెను. ఆయన పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. (యెషయా. 53:5)

మరచిపోవద్దు నీ అవసరతలు అన్నిటికంటె దేవుడు గొప్పవాడు. “ఇంతకు ముందులాగా నీవు ఉండవు” ఆమేన్.